www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 8 జనవరి 2024
5
కాకినాడ



9, 10, 11 తేదీల్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - కరప

కరప మండలంలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలపై ఆదివారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పింకే శ్రీలక్ష్మి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రెడ్డిపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కొంకి అప్పారావు, ఎంఇఒ కొప్పుల బులి కృష్ణవేణి మాట్లాడుతూ ఆయా గ్రామాల కార్యదర్శుల ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు ప్రత్యేక శ్రద్ధతో ఆడుదాం ఆంధ్ర పేరుతో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలను నిర్వహించాలన్నారు.

పోరాటానికి భయపడే ఎస్మా ప్రయోగం

- కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎస్మా ప్రతుల దహనం
- 9న జైల్ భరో నిర్వహించాలని అఖిలపక్షం నిర్ణయం


కేంద్ర కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు శేషబాబ్జి

ప్రజాశక్తి - కాకినాడ

చట్టబద్ధంగా పోరాడే అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించి జగన్ ప్రభుత్వం తన భయాన్ని బయట పెట్టుకుందని కేంద్ర కార్మిక సంఘాలు దుయ్యబట్టాయి. స్థానిక ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల నిరసన శిబిరం వద్ద కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఎస్మా చట్టం ప్రయోగిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒ ప్రతులను దహనం చేశారు. అనంతరం ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి అధ్యక్షతన జరిగింది. అంగన్‌వాడీల సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు గదుల సాయి బాబు, సీనియర్ దళిత నేత అయితా బత్తుల రామేశ్వర రావు, సిపిఎం జిల్లా కన్వీనర్ మోర్తా రాజశేఖర్, ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి పిట్టా వర ప్రసాద్, ఐలు రాష్ట్ర కార్యదర్శి జ్యోతి, ఐఎన్‌టియుసి ఉభ య తెలుగు రాష్ట్రాల కార్య నిర్వాహక కార్యదర్శి తాళ్లూరు రాజు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాజబాబు, ఎఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ అంజిబాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత 27 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఆడపడుచుల పట్ల నిర్బంధాన్ని ప్రయోగించేందుకు ఎస్మా చట్టాన్ని జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిందని, తక్షణమే ఎస్మాని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా నోటీసు ఇచ్చి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలతో 5 దఫాలు నిర్వహించిన చర్చలు తూతూమంత్రంగానే సాగాయని అన్నారు. సమస్యకు పరిష్కారం చూపకుండా వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడమంటే వారి ఉద్యమానికి జగన్ సర్కార్ భయపడుతుందని అర్థం అవుతుందన్నారు. గతంలో ఎస్మాను ప్రయోగిం చిన ప్రభుత్వాలు కాలగర్భ ంలో కలిసిపోయాయని, ఆ జాబితాలోకి వైసిపి వెళ్లబోతుందని ఎద్దేవా చేశారు. మహిళా సాధికారత గురించి ప్రగల్బాలు పలుకుతున్న జగన్మోహన్ రెడ్డి అంగన్‌వాడీల మహిళలనే విషయాన్ని మరచిపోయి వారి ఉద్యమాన్ని అణిచివేసేందుకు ఎస్మా చట్టాన్ని ప్రయోగించి తన ఖఠినత్వాన్ని చాటుకుంటున్నారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.18 వేలకు పెంపుదల చేసిందని, ఇది చూసైనా జగన్ రెడ్డి ప్రభుత్వం సిగ్గు తెచ్చుకోవాలని అన్నారు. అంగన్‌వాడీలకు మద్దతుగా ఈ నెల 9న జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు తీర్మానించాయి. పట్టుదలతో పోరాడుతున్న అంగన్‌వాడీలకు కేంద్ర కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు అండగా నిలిచినందుకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుబండి చంద్రావతి కృతజ్ఞతలు తెలిపారు.


ఎస్మా ప్రయోగ జిఒ ప్రతులను దహనం చేస్తున్న సంఘాల నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఎంఎస్ఆర్‌యు రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రటరీ వెంకట్రావు

4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

-ఎపిఎంఎస్ఆర్‌యు నూతన కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి - కాకినాడ

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఎపిఎంఎస్ఆర్‌యు జనరల్ బాడీ సమావేశం డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (ఎపిఎంఎస్ఆర్‌యు) కాకినాడ నగర బ్రాంచ్ 50వ వార్షిక జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. స్థానిక సుందరయ్య భవన్‌లో యూనియన్ నాయకుడు కె.అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రటరీ సి. వెంకట్రావు మాట్లాడుతూ ఎందరో పూర్వ నాయకులు చేసిన ఉద్యమాలతో అనేక హక్కులను రాబట్టుకున్నామని, ఆ హక్కులను కాపాడుకునందుకు రాబోయే కాలంలోనూ ఉద్యమాలను కొనసాగించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు ఇతర కార్మిక సంఘాలతో కలిసి తమ పోరాటాన్ని సాగించాలని పిలుపునిచ్చారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్‌ను పటిష్టంగా అమలు చేసేలా ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ మెడికల్ రిప్స్ యూనియన్ తమ డిమాండ్ల గురించే కాకుండా ప్రజలందరి ఆరోగ్య రక్షణ కొరకు ఉద్యమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎఆర్‌సి.వర్మ ప్రవేశ పెట్టిన కార్యదర్శి నివేదికను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశం ప్రారంభానికి ముందుగా పలువురు అమరవీరులకు నివాళులర్పించారు. మందులు వైద్య పరికరాలపై జిఎస్‌టి. పూర్తిగా తొలగించాలని, ప్రభుత్వ వైద్య ఆరోగ్య రంగాలకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని, మెడికల్ రిప్స్ వ్యక్తిగత గోప్యతకు రక్షణ ఉండాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంచాలని, అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలకు సంఘీభావం ప్రకటిస్తూ తీర్మానాలు చేశారు.

నూతన కార్యవర్గం ఏకగ్రీవం

అనంతరం నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది. నూతన అధ్యక్షుడుగా ఎం.ఎ. స్వామి, కార్యదర్శిగా సత్య శ్రీనివాస్, కోశాధికారిగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా దీక్షిత్, వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా వర్మ, శ్యామ్, కమిటీ సభ్యులుగా సుబ్రహ్మణ్యం, అశోక్, కిశోర్, హుస్సేన్, సతీష్, షంషుద్దీన్, దుర్గా ప్రసాద్, ఆదినారాయణ, నరేష్, అప్పారావు, ప్రసాద్, అయ్యప్ప, శేఖర్ తదితరులు 24 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సిఎం జగన్‌తోనే పేదల అభ్యున్నతి

ప్రజాశక్తి - పెదపూడి

ముఖ్యమంత్రి జగన్‌తోనే పేదల అభ్యున్నతి సాధ్యమవుతుందని ఎంపిపి కేతా తులసి అన్నారు. రాజుపాలెం గ్రామంలో ప్రభుత్వం నూతనంగా పెంచిన సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఆదివారం సాయంత్రం సర్పంచి గుత్తుల పుష్పావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి మాట్లాడుతూ జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ రూ.3వేలకు పెంచారన్నారు. గ్రామంలో 350 మందికి పండగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ చేయడం చాలా అభినందనీయమన్నారు. పేదల సంక్షేమం సీఎం జగన్తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఎంపిటిసి సభ్యురాలు బి.దుర్గా భవాని, ఉప సర్పంచి నాగుమళ్ల వీరభద్రరావు. పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, ఇఒపిఆర్‌డి ఎం.సత్యనారాయణరెడ్డి. సచివాలయం కార్యదర్శి సుంకర వీరస్వామి నాయుడు, పార్టీ గ్రామ కన్వీనర్ నల్లా సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు ఫించన్ సొమ్మును అందిస్తున్న ఎంపిపి తులసి

నేడు కలెక్టరేట్‌లో యథావిధిగా స్పందన

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ కలెక్టరేట్ స్పందన హాలులో ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అర్జీదారులు, జిల్లా అధికారులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు.


కప్‌ను అందిస్తున్న చిన్నయ దొర

యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

యువత చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని భారతమాత సేవ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొరకపూడి చిన్నయ్య దొర పిలుపునిచ్చారు. సామర్లకోట సత్యనారాయణపురంలో ఆదివారం సాయంత్రం ఎస్ఎన్‌పి యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఆర్గనైజర్లు ఏర్పాటు చేసిన ఒక్కరోజు లైట్ వెయిట్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో సత్యనారాయణ పురం ప్రాంతానికి చెందిన నాలుగు టీంలు పాల్గొనగా తేజా సూపర్ కింగ్స్ విన్నర్స్ గా నిలవగా, శివ సిక్సర్స్ జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేతలకు అతిథులు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సేపేని సురేష్, సరోజ వాసు, వర్రే సతీష్, విస్సు, అలోక్ పాల్గొని క్రీడాకారులకు పలు సూచనలు చేసి,విజేతలను అభినందించారు.

గ్రామాల్లో వికాస్ భారత్

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎం.కొత్తూరు, దిగువాసివాడ గ్రామాల్లో వికాస్ భారత్ కార్యక్రమం ఎంపిడిఒ గోవిందు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.

ఎస్మా ప్రయోగంపై అంగన్‌వాడీల ఆగ్రహం

ప్రజాశక్తి - యంత్రాంగం

అంగన్‌వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడంపై అంగన్‌వాడీల ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాడితే పోయేదేమి లేదు...బానిస సంకెళ్లు తప్ప అంటూ రాష్ట్ర ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకునేందుకు అంగన్‌వాడీలు సిద్ధం అవుతున్నారు. అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారానికి 27వ రోజుకు చేరింది. జిల్లావ్యాప్తంగా వివిధ సెంటర్లలో ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఒ ప్రతులను దహనం చేశారు. **కాకినాడ** స్థానిక ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల 27వ రోజు దీక్షను ఆదివారం ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. దీక్షా శిబిరాన్ని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి సందర్శించి మాట్లాడారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న అంగన్‌వాడీలపై ఉక్కుపాదాన్ని మోపేందుకు జగన్ సర్కార్ ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దారుణమన్నారు. ఎన్నో పోరాటాలను సాగించిన అంగన్‌వాడీల ఉద్యమాన్ని ఇటువంటి చట్టాలు ఏమీ చేయలేవని అన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి అందుకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఎస్మా చట్టాల ద్వారా ఉద్యమాలను అణిచివేయాలని చూసిన గత ప్రభుత్వాలు ఎక్కడ ఉన్నాయో గుర్తు చేసుకుంటే మంచిదని సలహా ఇచ్చారు. అంగన్వాడీల పోరాటానికి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి నొక్కు లలిత, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సింహాచలం, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాఘవులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, సిఐటియు జిల్లా నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, సొసైటీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు మద్దతుగా మాట్లాడారు. **పెద్దాపురం** స్థానిక మున్సిపల్ సెంటర్లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్ద అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ విడుదల చేసిన జివో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ నాయకులు దాడి బేబీ మాట్లాడుతూ గతంలో ఉద్యోగుల, కార్మికులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించిన ప్రభుత్వాలు రాజకీయంగా ఏవిధంగా పతనం అయ్యాయో చరిత్రను తెలుసుకుంటే మంచిదని సలహా ఇచ్చారు. అంగన్‌వాడీల సమ్మెకు సామర్లకోట యుటిఎఫ్, ప్రజానాట్యమండలి కళాకారులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, యూనియన్ నాయకులు అమల, నాగమణి, టిఎల్ పద్మావతి, తులసి, స్నేహలత, లక్ష్మి, నాగదేవి, జి.మహాలక్ష్మి, జి.లోవ కుమారి, తదితరులు పాల్గొన్నారు. **కిర్లంపూడి** అంగన్ వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ జారీ చేసిన జిఒను కాఫీ లను దహనం చేశారు. స్థానికంగా జరుగుతున్న అంగన్‌వాడీల నిరసన శిబిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ మండల అధ్య క్షురాలు రత్నం, కె.అచ్యుతాంబ, ఎలిజిబిత్ రాణి, పి.సావిత్రి, షేక్ పరివిన్, జి.రత్నం, పి.మంగాయమ్మ, పి.ప్రభావతి, హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.



రిలే దీక్షను ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు


పెద్దాపురంలో జిఒ ప్రతులను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు


కిర్లంపూడిలో జిఒ ప్రతులను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు

తుని సభను విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కొండబాబు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 10న తుని నియోజకవర్గంలో జరుగుతున్న సభను విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పిలుపునిచ్చారు. టిడిపి కార్యాలయంలో అర్బన్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అరాచక పాలనకుతోడు వైసిపి ప్రభుత్వ వైఫల్యాలే తెలుగుదేశం పార్టీకి గెలుపు బాటలు కాబోతున్నాయని అన్నారు. ఈ నెల 10న తుని నియోజకవర్గంలో జరుగుతున్న బహిరంగ సభకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నారని, ఈ సమావేశానికి పెద్దఎత్తున టిడిపి కార్యాకర్తలు, అభిమానులు, ప్రజలను కదిలించేలా నాయకత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు అయితాబత్తుల ఆనందరావు, నాగిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపిలో మొదలైన తిరుగుబాట్లు, అసంతృప్తి జ్వాలల్లో ఆ పార్టీ పూర్తిగా కాలి బూడిద కావడం ఖాయమని, జగన్ అరాచక విధానాలకు సొంత చెల్లి, తల్లి ఛీకొట్టారని, తన వెంట నడిచిన నాయకులంతా జారిపోతున్నారన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్‌ని, కాకినాడలో దోపిడీ పాలన సాగిస్తున్న ద్వారంపూడిని తరిమి కొట్టడానికి ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తాజుద్దీన్, గదుల సాయిబాబా, దండిప్రోలు నాగబాబు, తుమ్మల రమేష్, గుజ్జు బాబు, అంబటి చిన్నా, ఒమ్మి బాలాజీ, సీకోటి అప్పలకొండ, కొల్లు కుమారి, రిక్కా లక్ష్మి, మెంటారావు, గాది శివ, గుత్తుల రమణ, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి హెరిటేజ్ సాయం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్


మృతుని కుమార్తెకు నగదును అందిస్తున్న రఘురామ్

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆటో యూనియన్ సభ్యుడు గూనపల్లి లక్ష్మణరావు కుటుంబానికి హెరిటేజ్ డైయిరీ ఆర్థిక సాయాన్ని అందించింది. వైసిపి నాయకుడు ఒమ్మి రఘురామ్ హెరిటేజ్ డెయిరీ ప్రతినిధి సరకనం కన్నారావు దృష్టికి మృతిని కుటుంబం ఇబ్బందులను తీసుకెళ్లారు. దీంతో హెరిటేజ్ డెయిరీ సంస్థ రూ.1 లక్షను మంజూరు చేసింది. సంబంధిత ఆర్థిక సాయాన్ని ఆదివారం స్థానిక నెహ్రూ నగర్ కాలనీలో ఉంటున్న మృతిని కుటుంబానికి రఘురామ్ అందచేశారు. ఇన్సూరెన్స్ నుంచి రావాల్సిన సొమ్మును త్వరలోనే రప్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి శ్రీను, ఆటో యూనియన్ అధ్యక్షులు కిలపర్తి వీరబాబు, వైసిపి నాయకులు నీలపల్లి అప్పారావు, రెడ్డి బానుప్రతాప్, దత్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో ఉపాధిని పరిరక్షించండి

ప్రజాశక్తి - పెద్దాపురం

వ్యవసాయ రంగంలో ఉపాధిని పరిరక్షించి వలసలను అరికట్టాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. మండలంలోని పులిమేరులో జరిగిన రైతు కూలీ సంఘం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టివేయబడిందన్నారు. పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. కౌలు రైతులకు సాగు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదన్నారు. వ్యవసాయ యాంత్రికరణ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయారన్నారు. ఉపాధి లేక గ్రామీణ కూలీలు పట్టణాలకు, నగరాలకు వలసలు పోతున్నారన్నారు. ఈ సభలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వల్లూరు రాజబాబు, కుంచే అంజిబాబు, దేశెట్టి సురేష్, ముసలి బాబు, బీడీల నాగేశ్వరరావు, గుడాల భూషణం, పిల్లి అన్నవరం, వర్ధనపు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన మున్సిపల్ కార్మికుల ఆందోళన


ప్రజాశక్తి - యంత్రాంగం

తమ డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసవధిక సమ్మె ఆదివారం కొనసాగింది. జిల్లాలోని పలు మున్సిపల్, నగర పంచాయితీల్లో జరుగుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ధర్నాలు, ర్యాలీలు నిర్వహించారు. **కాకినాడ** స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి ముత్తా గోపాలకృష్ణ వారధి వరకూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆ సెంటర్లో మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల డిమాండ్స్‌ను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నక్క లక్ష్మణ్, జానీపల్లి అప్పన్న, హరి, లోవ, కటారి సత్యనారాయణ, అప్పన్న, ములికి సత్యనారాయణ, తదితరులు నాయకత్వం వహించారు. **సామర్లకోట రూరల్** స్థానిక మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ సెంటర్ వరకూ సాగిన ఈ ర్యాలీలో ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దిరెడ్డి సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎలిశెట్టి రామదాసు తదితరులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బొచ్చా శీను, కసింకోట ఆనందరావు, కసింకోట కిషోర్, ఎస్.శ్రీనివాస్, చింతల రమణ, బంగారు రత్నం, బంగారు తులసి, తదితరులు నాయకత్వం వహించారు. **పెద్దాపురం** మున్సిపల్ సెంటర్‌లోని సమ్మె శిబిరం వద్ద సిఐటియు నాయకులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ వర్కర్లతో చర్చలు జరుపుతున్నామనే పేరుతో కాలయాపన చేయటం అన్యాయమన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యమ్రంలో సిఐటియు నాయకులు సిరపరపు శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివకోటి అప్పారావు, సింగంపల్లి సింహాచలం, ద్రౌపతి శ్రీను, వేలాపు శివ, వర్రె భవాని, ముత్యాల సత్యనారాయణ, వర్రె కుమారి, నాగ దుర్గ, మడికి కృష్ణ, బంగారు సూరిబాబు, తదితరులు నాయకత్వ వహించారు.



కాకినాడలో మానవహారం నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం గ్రామం శివారు పేకాట శిబిరంపై ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తన సిబ్బందితో ఆదివారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.32, 780 స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కోడి పందేలపై దాడి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని అంకంపాలెం గ్రామం శివారు ఏటిగట్టు వద్ద కోడిపందేలు ఆడుతున్నారన్న సమాచారంతో ఆదివారం ఎస్ఐ బివై .కిరణ్ కుమార్ తన సిబ్బందితో దాడి నిర్వహించారు. ఈ దాడిలో కోడిపందేలు ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 400, ఒక కోడిపుంజును, 4 కోడి కత్తులు స్వాధీన చేసుకుని కేసు నమోదు చేసినట్లు అని తెలిపారు.

ఎస్మా ప్రయోగం హేయమైన చర్య

ప్రజాశక్తి - కాకినాడ

అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించడం హేయమైన చర్య అని జిల్లా హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డి.ఎ.రత్నరాజు అన్నారు. వారి కుటుంబాలను వదిలి తమ హక్కుల కోసం ఉద్యమాన్ని నిర్వహిస్తున్న వారిని అణిచి వేసేందుకు ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం అప్రజాస్వామికమని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న విపరీతమైన ధోరణిని ఉద్యోగులందరూ గుర్తించాలన్నారు. ఒకప్పుడు గుర్రాలతో తొక్కించారని చెప్పిన నేటి పాలకులు మొత్తంగా ఉద్యమాన్నే అణిచివేసేందుకు నియంతలా మారడం దుర్మార్గమని అన్నారు. న్యాయపరమైన డిమాండ్స్‌ను ప్రభుత్వమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇదే పంథాలో ముందుకు సాగితే ఉద్యమ రూపం మారి ప్రభుత్వ మనుగడకే ప్రమాదమని గ్రహించుకుంటే మంచిదని సలహా ఇచ్చారు.


పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న జ్యోతుల నవీన్

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని వెంగయమ్మపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వైసిపి నాయకులు అప్పాన అమ్మాజీ, దాసరి చిన్న, వల్లేపు భాస్కర రావు, శ్రీనులకు ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమ్మాజీ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని మా ఓట్ల ద్వారా గద్దెనెక్కిన సిఎం జగన్ రెడ్డి ప్రజల అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. ఒక ఇల్లు కట్టుకోవాలన్న భయపడే పరిస్థితులను తీసుకొచ్చారని వాపోయారు. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని, రాబోయే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్‌విఎస్.అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, వల్లేపు అన్నవరం, గెడ్డం అన్నవరం, శరకాని సుబ్బారావు, దశరథ బాపూజీ, రాయి సాయి వెలిశెట్టి బుజ్జి, నలమాటి ఆనంద్, కుప్పా తాతారావు తదితరులు పాల్గొన్నారు. .


టిడిపిలో చేరిన వారితో జ్యోతుల నెహ్రూ

మల్లేపల్లిలో వైసిపికి ఎదురుదెబ్బ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి అన్నపురాజిపేటలో వైసిపికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. లంక శ్రీను, కొల్లు త్రిమూర్తులు, కళారి బాబురావు ఆధ్వర్యంలో వైసిపికి చెందిన కలీం శ్రీను, బలిరెడ్డి వెంకన్న, చిక్కాల తాతారావు, పాండ్రంగి శ్రీను, మండే శ్రీను, కవలపల్లి బ్రహ్మం, కలిమి శివ, కలిమి నాగేశ్వరరావు, గొల్లపల్లి చక్ర రావు, చిక్కాల అప్పారావు, గొర్ల నాగేష్ తదితర 50 కుటుంబాల వారు జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి నెహ్రూ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ అన్నపురాజుపేటలో పార్టీలో చేరుతున్న వారందరూ పాత కొత్త కలయికతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, యర్రంశెట్టి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

చోరీ ప్రాంతం పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి గ్రామంలో వెంకటరమణ జ్యువెలర్స్ నందు శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బంగారం, వెండి నగలు అపహరించుకుపోయారు. దీనిపై దుకాణయజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం దొంగతనం జరిగిన ప్రదేశాన్ని రామచంద్రపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ పరిశీలించారు. ఆయన వెంట సీఐ శ్రీధర్ కుమార్, ఎస్ఐ బళ్ళా శివకష్ణ తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విలసవిల్లి బాలయోగి వారధి దగ్గర ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ సలాది ఊర్మిళదేవి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ తదితరులు పాల్గొన్నారు

చలికాలం జాగ్రత్తలు తీసుకోవాలి

డిఎం హెచ్‌ఒ నరసింహ నాయక్





ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జిల్లాపై చలి పులి పంజా విసురుతోంది. ఉదయం ఎనిమిది గంటలు దాటినా ప్రజలు బయటకు రావడానికి ధైర్యం చేయలేకపోతున్నారు. పొగమంచు పూర్తిగా కమ్ముతుంది. దానికి తోడు చల్లని గాలులు వీస్తుండడంతో ఎముకలు కొరికే చలి ప్రజల్ని వణికిస్తోంది. దీంతో బయటకు రావాలంటే పిల్లలు, వృద్ధులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె.నరసింహ నాయక్ తెలిపారు. ప్రస్తుతం అనారోగ్య సమస్యలు ఎక్కువగా బయట పడుతున్న నేపథ్యంలో ఆయన పలు అంశాలను వివరించారు.

ఎలాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది

ప్రస్తుతం కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఈ చలిలో వ్యాధులతో బాధపడేవారు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. చలి వలన ఊపిరితిత్తులు కొంత ఆయాసానికి గురవుతాయి. చర్మం పగుళ్ల బారడం ఆరంభమవుతుంది. మిగతావారితో పోలిస్తే చలికాలం పసికందులు, వృద్ధులకే సమస్యలెక్కువ. ఈ కాలం వీళ్లల్లో రెసిస్టెన్స్ లోపించి ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గుతుంది. దగ్గుతో కఫాన్ని బయటికి తెప్పించే శక్తి లేకపోవటం వల్ల ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ ఎక్కువవుతుంది.

వృద్ధులు, పసి పిల్లలపై ప్రభావం ఎక్కువగా ఉంటుందా

వృద్ధుల్లో ప్రత్యేకించి ఆర్థరైటిస్ ఉంటే ఎముకలు మరింత బిగుసుకుపోయే ప్రమాదం ఉంది. కదలికలు తగ్గి కొన్నిసార్లు పట్టుతప్పి పడిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. పసికందులను చలిగాలి సోకకుండా వెచ్చగా ఉంచాలి. స్వెటర్లు, మెత్తని రగ్గులు వాడాలి.

గుండె సంబంధిత వ్యాధులపై ఎలా అప్రమత్తంగా ఉండాలి

చలికాలంలోనే గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగానే ఉంటాయి. ఉష్ణోగ్రత పడిపోయినప్పుడు రక్తనాళాలు మూసుకుపోయి, రక్తాన్ని శరీర భాగాలకు పంపిణీ చేయడం గుండెకు కష్టమవుతుంది. ఈ స్థితిలో గుండె రక్తాన్ని పంపిణీ చేయడానికి ఎక్కువగా శ్రమిస్తుంది. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. ప్రత్యేకించి వృద్ధుల్లో సిస్టాలిక్, డయాస్టాలిక్ రక్తపోట్లు రెండూ పెరుగుతాయి. ఆస్తమా వ్యాధిగ్రస్తులై ఉంటే వారిలో చల్లగాలి వల్ల శ్వాసనాళాలు కుంచించుకుపోతాయి. అందువల్ల చలి గాలి తగలకుండా జాగ్రత్తలు తీసుకోవడమే పరిష్కారం.

కరోనాపై మీరిచ్చే సలహాలు ఏమిటి

కరోనాపై అపోహలను వీడనాడి, అవగాహనతో మసులుకోవాలి. కరోనాపై ఎవరూ ఆందోళన చెందనవసరం లేదు. జాగ్రత్తలు తీసుకుంటే దూరం పెట్టవచ్చు.

జెఎఎస్ కార్యక్రమం ఎలా అమలవుతుంది

జిల్లాలో జరుగుతున్న రెండవ దశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సక్రమంగా నిర్వహించడంతోపాటు వైద్య శిబిరాల్లో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క ఆసుపత్రులకు రిఫరల్ చేసిన కేసులపై వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసే విధంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నాం. వైద్య శిబిరాల్లో ప్రత్యేక కేసుల కింద నమోదైన వాటిని ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు పంపించి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముద్రించిన కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ నూరు శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

జాంధానీ చీరకు జాతీయ గుర్తింపు

-మగువలు మెచ్చే చీర ఉప్పాడ జాంధాని

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఉప్పాడంటేనే... చేనేత చీరలకు ప్రసిద్ధి.. ఇలాంటి ఉప్పాడ చీరలకు జాతీయ అవార్డు లభించింది. ఉప్పాడ జాంధాని చీరలు... దేశంలో బంగారు కీర్తి పథకాన్ని సాధించింది. భారత ప్రభుత్వం 2023 సంవత్సరానికి ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ జాతీయ అవార్డు లలో వ్యవసాయేతర విభాగం క్రింద ఉప్పాడ జాంధాని చీరలు ఉత్పత్తులకు కాకినాడ జిల్లాకు గోల్డ్ అవార్డు లభించింది. ఈ నెల 3వ తేదీన, న్యూఢిల్లీలోని భారత మండపంలో కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వశాఖ, పరిశ్రమలు, అంతర్జాతీయ వాణిజ్య ప్రోత్సాహక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ నిర్భర్ భారత్ ఉత్సవ్-2024 వేడుకలలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డా.సుబ్రమణ్యం జయశంకర్, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ చేతుల మీదుగా కాకినాడ జిల్లాకు ఈ అవార్డును ప్రదానం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్ తరపున జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి కూరెళ్ళ పెద్దిరాజు ఈ అవార్డును అందుకున్నారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ అవార్డులకు జాతీయ స్థాయిలో మొత్తం 560 ధరఖాస్తులు నమోదు కాగా, 64 ధరఖాస్తులు మాత్రమే నామినేట్ అయ్యాయి. వీటిలో వివిధ రాష్ట్రాలకు చెందిన 16 ప్రొడక్ట్ లకు జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నాయి. వ్యవసాయేతర విభాగంలో ఉప్పాడ జాంధాని చీరలు ఉత్పత్తులకు కాకినాడ జిల్లా 2023 సంవత్సరానికి వన్ డిస్ట్రిక్ట్ -వన్ ప్రొడక్ట్ అవార్డును గెలుచుకుంది.


అవార్డును కలెక్టర్ కృతికా శుక్లాకు అందిస్తున్న పెద్దిరాజు

జాతీయ అవార్డు రావడం పై హర్షం

ఉప్పాడ జాంధాన్ని చేనేత చీరలకు జాతీయ అవార్డు రావడంపై ఉప్పాడ చేనేత కార్మికులు, వ్యాపారులు వర్షం వ్యక్తం చేశారు. ఉప్పాడ జాంధాన్ని చీరలు ధరించేందుకు ప్రతి మహిళా చూపుతుందన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉప్పాడ చేనేత వ్యాపారులు లోల్ల సత్తి పండు, చొడిశెట్టి సురేష్, సతీష్, గంగ ,హరిబాబు, త్రిమూర్తులు, సిలామంతుల రాంబాబు, మల్లిబాబు, మధు, మహేష్ తదితరులు ఉన్నారు.

ఉప్పాడ జాంధానీ చీరల వైభవం ఇది

ఉప్పాడ జాంధాని చీరలకు అవార్డు రావడంపై ఇక్కడ కార్మికులు కష్టం ఎంతగానో ఉంటుంది. నేత కార్మికులు ఒక జాంధాని చీరను తయారు చేసేందుకు పది నుంచి 30 రోజులు ఎంతో శ్రమిస్తారు. ముగ్గురు చేనేత కార్మికులు 15 రోజులు కష్టపడితే.. ఒక అందమైన జందని చేనేత చీర బయటకు వస్తుంది. ఈ జాంధానీ చీరలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమంది ఉపాధి పొందుతున్నారు. జాంధాని చీరలు అంటే రెండు వైపులా ఒకే డిజైన్తో... ఎంతో తేలికగా ఉండే విధంగా ఉప్పాడ చీరలు తయారు చేయడం ఉప్పాడ చేనేత కార్మికుల ప్రత్యేకత.

ఒడిగోస్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడ

ఒడిగోస్ సేవలు అభినందనీయమని ఎపి ప్రభుత్వ న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ అన్నారు. స్థానిక ఒడిగోస్ కార్యాలయంలో ఆదివారం అభినందన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఒడిగోస్ సిఇఒ వార వినోద్ అధ్యక్షత వహించి మాట్లాడారు. సిలికాన్ ఇండియా ఇంటర్నేషనల్ మ్యాగజిన్ గుర్తించిన టాప్ 10 ప్రామిసింగ్ ఇన్స్టిట్యూట్‌లలో ఒకటిగా ఒడిగోస్ నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు సాఫ్ట్వేర్ కోర్సెస్ లో శిక్షణ ఇవ్వడానికి ఒడిగోస్ విశేష కృషి చేస్తున్నదని కొనియాడారు. సివైఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తి రాజు మాట్లాడుతూ అనేకమంది విద్యార్థులకు ఉద్యోగ సాధనలో ఒడిగోస్ సంస్థ కీలకపాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ఒడి డాక్టర్ పివివి. సత్యనారాయణ, రాష్ర నాయకులు గగారిన్, కామేష్, భీమారావు, జానకిరామ్‌చౌదరి, విక్లిఫ్ తదితరులు పాల్గొని వార వినోద్‌కు సిలికాన్ ఇండియా షీల్డ్‌ను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఒడిగోస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.


వినోద్‌ను షీల్డ్‌ను బహుకరిస్తున్న జూపూడి, తదితరులు

జగ్గంపేటలో జనసేన పార్టీని గుర్తించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీని గుర్తించాలని పార్టీ జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. స్థానికంగా ఆయన ఆది వారం మీడియా సమావేశంలో మాట్లాడారు. జగ్గంపేటలో జనసేన పార్టీ ఇదివరకుతో పోలిస్తే బాగా బలపడిందని, పార్టీ ఆవిర్భావం నుంచి అంచెలంచెలుగా ఎదిగి విజ యం దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. జగ్గం పేట నియోజకవర్గంలో పొత్తులో భాగంగా జనసేనకు సీటు ఇస్తే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, పార్టీ అభివృద్ధికి కష్టపడిన జనసేన కార్యకర్తలు గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి కుతుహలంగా ఉన్నారన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మొద్దు అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ తీసుకునే ఏ నిర్ణయాన్ని అయిన శిరసా వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజ్, జగ్గంపేట మండల అధికార ప్రతినిధి పాలిశెట్టి సతీష్, ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

వైసిపి ప్రభుత్వం ద్వారానే సంక్షేమం

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్రంలో ప్రజా సంక్షేమం సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. స్థానిక గౌరీ కోనేరు సెంటర్ లోని ముప్పన రామారావు కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన 14 వ సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు పింఛన్లు, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. 529 మందికి పింఛన్లు, 760 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యమ్రంలో వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు కట్టా రాజబాబు, నీలంశెట్టి అమ్మాజీ, సత్యభాస్కరరావు, గోకేడ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.


పింఛన్లను పంపిణీ చేస్తున్న దొరబాబు

రాజకీయ పునర్జన్మ ఇచ్చింది జగన్


సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి ఇన్‌చార్జ్ తోట నరసింహం

ప్రజాశక్తి - గండేపల్లి

తనకు రాజకీయ పునర్జన్మ ఇచ్చింది వైఎస్ జగన్ అని జగ్గంపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తోట నరసింహం అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో వైసిపి మండల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మరోసారి రాజకీయ పునర్జన్మ ఇచ్చిన జగన్‌కు రుణపడి ఉంటానని అన్నారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే తన ముందున్న లక్ష్యమన్నారు. జగ్గంపేట నియోజకవర్గ ప్రజలకు పదేళ్లపాటు దూరంగా ఉన్నప్పటికీ తనపై ఎంతో అభిమానం ఉంచి ఆదరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.కొంతమంది నాయకులు విమర్శలు చేస్తున్నారని వాటికి నేను జవాబు ఇచ్చే పని లేదన్నారు. తాను ఏనాడు ఏ నాయకుడిని విమర్శించలేదని, ప్రజలు సమస్యలు పరిష్కరిస్తూ వారికి సేవ మాత్రమే చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట రాంజీ, ఎంపిపి చలగళ్ళ దొరబాబు, మద్దిపట్ల రామకృష్ణ, ఒమ్మి రఘురాం, ఒబిన్ని సత్యనారాయణ, గుల్లా ఏడుకొండలు, రామకుర్తి మూర్తి, తొండపు రమణారెడ్డి తాళ్లూరు మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సొంత గృహాలు


సమావేశంలో మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలని లక్ష్యంతో సిఎం జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం చేపట్టారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని అచ్చంపేట శివారు బ్రహ్మానందపురం జగనన్న లేఔట్‌లో పనసపాడు గ్రామానికి చెందిన సుమారు 200 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల అప్పగింత కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దొరబాబు మాట్లాడారు. రెండో పేజ్‌లో జగనన్న కాలనీలో లబ్ధిదారులందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. లబ్ధిదారులు ఇళ్ల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వైస్ ఎంపిపి మలసా శ్రీను, ఉండూరు గ్రామ సర్పంచ్ సత్యడి ధనలక్ష్మి, ఉపసర్పంచ్ కోప్పిరెడ్డి రాధాకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, డిప్యూటీ తహశీల్దార్ ఆర్.శ్రీనివాస్, ఉండూరు గ్రామ కార్యదర్శి తోట సత్యనారాయణ, విఆర్‌ఒలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చెత్తకు నిప్పు పెట్టడం ఆపాలి

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఇంద్రపాలెం లాకుల వద్ద గల పిఠాపురం మహారాణి రిక్రియేషన్ లేడీస్ క్లబ్‌లో చెత్తకు నిప్పు పెట్టడం ఆపాలనికాకినాడ రూరల్ సిపిఎం మండల కమిటి డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. క్లబ్ గ్రౌండ్‌ను వివిధ ఫంక్షన్లకు అద్దెకు ఇస్తూ ఫంక్షన్ తర్వాత రోజు చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను పురపాలక సంస్థ ద్వారా బయటకు తరలించకుండా నిప్పు పెడుతున్నారని అన్నారు. దీనివల్ల చుట్టు ప్రక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇదే అంశాన్ని సిపిఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, ఉదయ భాస్కర్ క్లబ్ బాధ్యుల దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. అయినా నిర్వాహకుల్లో ఏమాత్రం మార్పు లేదని, కావున ఉన్నతాధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.


చెత్తను తగులపెట్టడంతో వ్యాపిస్తున్న పొగ కాలుష్యం

పడాల జీవితం-సాహిత్యం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

అభ్యుదయ రచయి తల సంఘం (అరసం), ఎస్‌కెవిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పడాల రామారావు శతజయంతోత్సవాల సందర్భంగా పడాల రామారావు జీవితం, సాహిత్యం పుస్తకాన్ని అవిష్కరించారు. 30 మంది రాష్ట్రస్థాయిలోని ప్రముఖ సాహితీవేత్తలకు పడాల రామారావు స్మారక పురస్కారాలు అందజేశారు. కళాశాలలోని వివేకవర్ధిని సెమినార్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి రాజమహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ టికె.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధిపతి పివిబి.సంజీవరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్ ఆర్‌వి.సూర్యనా రాయణరాజు, పుస్తక రచయిత డాక్టర్ పెనుమాకుల భాస్కరరావు, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, ఎస్‌కెవిటి.కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రమణమూర్తి, పురస్కార గ్రహీత, రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య, పడాల రామారావు తనయుడు పడాల సోమశేఖరరావు, రమాదేవి దంపతులు, మాదేటి రవిప్రకాష్, చీకట్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.


పుస్తకావిష్కరణ చేస్తున్న ప్రముఖులు

యానాం వార్తలు

జోరుగా.. హుషారుగా..

ఘనంగా యానాం ప్రజా ఉత్సవాలు


ప్రజాఉత్సవాలకు హాజరైన ప్రజలు

ప్రజాశక్తి - యానాం

పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 20వ యానాం ప్రజా ఉత్సవాలు ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభం అయ్యాయి. వివిధ సాంస్కతిక కార్యక్రమాలు, సాహస విన్యాసాల ప్రదర్శనలతో యానాం ప్రజా ఉత్సవాలు ప్రజలను, ముఖ్యంగా యువతి యువకులను హుషారెత్తిస్తున్నాయి. ఉత్సవాల రెండో రోజైన ఆదివారం నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు యువతీ, యువకులను కేరింతలు కొట్టించాయి. యానాం పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ప్రక్క జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో ప్రజా ఉత్సవాలు జరుగుతున్న జీఎంసి బాలయోగి స్టేడియం జనంతో నిండిపోయింది. పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పర్యవేక్షణలో వేదిక వద్ద వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కలకత్తా నుంచి వచ్చిన డ్యాన్స్ టీమ్ ప్రదర్శించిన నత్యాలు అందరినీ అలరించాయి. అలాగే భారతీయ సాంప్రదాయ పద్ధతిలో ఫ్యాషన్ షో, జట్టి మూవీ బృందంచే సినీ డాన్స్ ప్రోగ్రాం, కలకత్తా మణిపూరి క్లాసికల్ డాన్స్ ప్రోగ్రాం, రాజమహేంద్రవరం కళాకారులచే ప్రత్యేక అడ్వాన్చర్ ప్రోగ్రాంలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

22వ ఫల పుష్ప ప్రదర్శనలు


ఆకట్టుకుంటున్న పుష్ప, మొక్కల ప్రదర్శన

ఫలపుష్ప ప్రదర్శనతో యానాంలో పండుగ వాతావరణం నెలకొంది. వేలాది మంది పూల ప్రేమికులు ఈ ప్రదర్శనకు విచ్చేస్తున్నారు. స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడా మైదానంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫలపుష్ప ప్రదర్శన సోమవారంతో ముగియనుంది. ఫలపుష్ప ప్రదర్శనకు పూణె, బెంగుళూరు, కడియం మొక్కలను తీసుకువచ్చారు. పూలతో వివిధ రకాల ఆకృతులను తయారు చేశారు. వివిధ రకాల ఆకృతులతో బొకేలు, డ్రై ఫ్లవర్ బొకేలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రాంగణంలో వివిధ రకాల కాయగూరలు, పూలమొక్కలు, చెట్లను ఉంచారు. సుమారు 100 రకాల ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. వీటిలో హెచ్లో స్పెషల్ రోజ్, క్రైసాసమయ, చామంతి, పాయిబేటియా, తాయి లాండ్ వెరైటీ, ఫైర్బల్, జీరాబారా, స్పోరియా విత్ పాయిన్సటియా, కులంచో, జెరినియా, ఇంపోసెన్స్, మ్యారీగోల్డ్ (వివిధ రకాల బంతి), బోగోనియా, వ్యాసోనియా, డెన్రా డ్రాబియా, జిమియా, హెలోషియా, పాడ్గెట్స్, డాలియా తదితర జాతులు దేశ, విదేశీ పుష్పాలు పూల ప్రేమికులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

యానాం క్రీడాకారుల ప్రతిభ



విజేతలకు ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - యానాం

కారైకల్‌లో నిర్వహించిన స్టేట్ స్కూల్ గేమ్స్ ఛాంపియన్షిప్ బ్యాడ్మింటన్ పోటీలలో యానాం క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలిచారని ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ ఆదివారం తెలిపారు. అండర్-19 బాలుర విభాగంలో బి.సూర్య కిరణ్, మణికంఠ, చింతా సాత్విక్, ముఖేష్ కుమార్‌లు విజేతలుగా నిలిచారన్నారు. విజేతలను విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నక్కల సుబ్బన్న, ఐవికె.మోహన్, జల్లి చంద్రశేఖర్, వడ్డి వరప్రసాద్, కొప్పనాతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

In the Honorable court of
II Additional District Judge
At : Visakhapatnam
I. A 111/22 In O.S 43/2011

Between:
E. Kalavathi ... Plaintiff
And
Sanyasamma & Others .... Defendents

NOTICE

To,
Marothu Chakradhar Rao S/o of Venkata Rao (Late) Hindu age 56 Years Dno 56-13-4, Vidhya Nagar Rajahmundry East Godavari District.
Bongarala Srinivasa Rao S/o Satyanarayana Rao Age 32 Years R/o at Dno 80-1-4/2 Rajamundhry East Godavari District.
Smt **Chode Sita Maha Mahalakshmi,** W/o Srinivas Apparao Hindu Age 40 Years Munasif Gari Street, D/no21-4-10, MandaPeta Villaga, East Godavari District.

Please take the notice that the above name plaintiff filed petition against you in IA 111/2022 OS 43/2011 and the matter Stands posted to **30.01.2024.** On that day you Have to attend personally or through an advocate attend before the Honorable court at **10:30am** failing which the matter will be decided ex-Parte in your absence.

M. Rama Manohari
Advocate,
Visakhapatnam

In the Honorable court of
II Additional District Judge
At : Visakhapatnam
I.A 112/22 In O.S 43/2011

Between:
E. Kalavathi ... Plaintiff
And
Sanyasamma & Others .... Defendents

NOTICE

To,
Marothu Chakradhar Rao S/o of Venkata Rao (Late) Hindu age 56 Years Dno 56-13-4, Vidhya Nagar Rajahmundry East Godavari District.
Bongarala Srinivasa Rao S/o Satyanarayana Rao Age 32 Years R/o at Dno 80-1-4/2 Rajamundhry East Godavari District.
Smt **Chode Sita Maha Mahalakshmi,** W/o Srinivas Apparao Hindu Age 40 Years Munasif Gari Street, D/no21-4-10, MandaPeta Villaga, East Godavari District.

Please take the notice that the above name plaintiff filed petition against you in IA 112/2022 OS 43/2011 and the matter Stands posted to **30.01.2024.** On that day you Have to attend personally or through an advocate attend before the Honorable court at **10:30 am** failing which the matter will be decided ex-Parte in your absence.

M. Rama Manohari,
Advocate,
Visakhapatnam